www.aksharadarbar.com
శుక్రవారం 17, మే 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :89 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05



రైతులకు తీపి కబురు

- త్వరలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి
- ఖాతాల్లో జమ చేసేందుకు సన్నాహాలు

04

లైంగికదాడి.. ఆపై హత్య

- అంగన్వాడీ టీచర్ మర్డర్ కు పక్కా ప్లాన్
- లిఫ్ట్ ఇస్తానని బైక్ పై తీసుకెళ్లి...
- అడవిలో లైంగికదాడి.. స్కార్ఫ్ మెడకు చుట్టి హత్య
- ఇద్దరు నిందితుల అరెస్టు.. నగలు, బైకు స్వాధీనం

04

- త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు
- ఇప్పటికే వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల వారీగా రిజర్వేషన్ల వివరాల సేకరణ
- సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని తాజాగా మంత్రి తుమ్మల ఆదేశాలు
- ప్రభుత్వ సన్నాహాలపై ఆశావహుల్లో ఉత్కంఠ
- మంత్రివర్గ సమావేశం నిర్ణయాలపై ఆసక్తి

స్థానిక సందడి

పంచాయతీ, పరిషత్ ఎన్నికలకు అధికారుల సన్నద్ధం

పల్లెల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. పంచాయతీ, పరిషత్, సహకార ఎన్నికల్లో పోటీ పోటీ చేయాలని ఉబలాటపడుతున్న ఆశావహుల్లో ఉత్కంఠ చోటుచేసుకుంది. రిజర్వేషన్ల వివరాలు, ఎన్నికల నిర్వహణ సమాచారాన్ని తెలుసుకునేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. సమాచారం కోసం అధికారులను అప్రోచ్ అవుతున్నారు. ఫోన్ ద్వారా లేదా నేరుగా అధికారులను కలిసి ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఏమైనా ఆదేశాలు వచ్చాయా అని తెలుసుకుంటున్నారు. నలుగురు కలిసిన చోట స్థానిక ఎన్నికలపైనే చర్చ జరుగుతోంది. ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. పార్లమెంటు ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల ముగిసిన తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్ నెలాఖరులో లేదా జూలై నెలలో పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కూడా ఉంటాయని చెప్పారు. స్థానిక ఎన్నికలపై ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచాయి. ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు కూడా తమ పార్టీ శ్రేణులను ఆకట్టుకునేందుకు పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో గుర్తింపు లభించనుందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు పార్లమెంట్ ఎన్నికల సమయంలో పల్లెల్లో స్థానిక ఎన్నికలను అస్త్రంగా వాడారు. లోక్ సభ ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు పంచాయతీ, పరిషత్ ఇతర స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆయా గ్రామంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు తమ పార్టీ కోసం శ్రమించారు.

02

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

దంచికొట్టిన వాన

తడిసిన ధాన్యం

అకాల వర్షా లు అన్నదాతలకు కన్నీరు పెట్టిస్తోంది. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం వానకు తడిసిపోయింది. వరద ఉధృతికి ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు ద్రాల నిర్వహకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేస్తే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని వాపోయారు. పది రోజుల కిందట తెచ్చిన ధాన్యంను కాంటా వేయాలని వర్ధన్నపేట రైతులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన రైతుల ధాన్యాన్నే కాంటా వేస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రాత్రి వర్షా లు కురిశాయి. శుక్రవారం కూడా కొనసాగింపు వర్షా లు పడ్డాయి. నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. జోగులాంబ, నాగర్ కర్నూల్ జిల్లాలో లోటు వర్షపాతం రికార్డు అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోను వర్షపాతం నమోదైంది. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

03

నేడు రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

రాష్ట్ర కేబినెట్ సమావేశం శనివారం సచివాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వివిధ శాఖలు పలు అంశాలపై నివేదికలు సిద్ధం చేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ విభజన వివాదాలపై మంత్రివర్గం చర్చించనుంది.

03

- అక్షర దర్బార్, హైదరాబాద్

- పంచాయతీ, పరిషత్ ఎన్నికలకు అధికారుల సన్నద్ధం
- త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు
- ఇప్పటికే వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల వారీగా రిజర్వేషన్ల వివరాల సేకరణ
- సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని తాజాగా మంత్రి తుమ్మల ఆదేశాలు
- ప్రభుత్వ సన్నాహాలపై ఆశావాహుల్లో ఉత్కంఠ
- మంత్రివర్గ సమావేశం నిర్ణయాలపై ఆసక్తి

'స్థానిక' సందడి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

పల్లెల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. పంచాయతీ, పరిషత్, సహకార ఎన్నికల్లో పోటీ పోటీ చేయాలని ఉబలాటపడుతున్న ఆశావాహుల్లో ఉత్కంఠ చోటుచేసుకుంది. రిజర్వేషన్ల వివరాలు, ఎన్నికల నిర్వహణ సమాచారాన్ని తెలుసుకునేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. సమాచారం కోసం అధికారులను అప్రోచ్ అవుతున్నారు. ఫోన్ ద్వారా లేదా నేరుగా అధికారులను కలిసి ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఏమైనా ఆదేశాలు వచ్చాయా అని తెలుసుకుంటున్నారు. నలుగురు కలిసిన చోట స్థానిక ఎన్నికల పైనే చర్చ జరుగుతుంది. ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసింది. పార్లమెంటు ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల ముగిసిన తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్ నెలాఖరులో లేదా జూలై నెలలో పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కూడా ఉంటాయని చెప్పారు. స్థానిక ఎన్నికలపై ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచాయి. ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు కూడా తమ పార్టీ శ్రేణులను ఆకట్టుకునేందుకు పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో గుర్తింపు లభించనుందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు పార్లమెంట్ ఎన్నికల సమయంలో పల్లెల్లో స్థానిక ఎన్నికలను అస్త్రంగా వాడారు. లోక్ సభ ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు పంచాయతీ, పరిషత్ ఇతర స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు దీంతో ఆయా గ్రామంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలు తమ పార్టీ కోసం శ్రమించారు.

ఎదురుచూపులు

ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో అందరి దృష్టి స్థానిక ఎన్నికలపై కేంద్రీకృతమైంది. ఆశావాగులు స్థానిక ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం గడువు గత ఫిబ్రవరి 2న ముగిసింది. దీంతో ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఆరు నెలల కోసం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. వీరి గడువు ఆగస్టు రెండున ముగిసిపోనుంది. మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల పదవీకాలం జూలై 3న ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయతీలు, పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన ద్వారా తెలుస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతుంది. వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాల వారీగా రిజర్వేషన్ల వివరాలను పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఇప్పటికే సేకరించింది. పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చింది. తాజాగా బ్యాలెట్ బాక్స్ లను కూడా సిద్ధం చేస్తుంది.

అధికారుల సన్నద్ధం

ప్రభుత్వం నిర్ణయం తీసుకోగానే ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాలుగా రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతుంది. ముందుగా బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావాల్సి ఉంది. తెలంగాణలో 12,814 గ్రామపంచాయతీలు, 88 వేల 682 వార్డులు, 620 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, 6,473 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయి. గ్రామపంచాయతీల్లో ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహించనుండగా ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు పార్టీ గుర్తుతో జరగనున్నాయి. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొదట పంచాయతీ ఎన్నికలు, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు జరపాలనే ఏర్పాట్లలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుంది.

ఆశావహుల్లో టెన్షన్

తాజాగా గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో పదవీకాలం ముగిసిన సహకార సంఘాల్లో సభ్యులను గుర్తించి ఎన్నికల నిర్వహణకు సత్వరమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల్లోని పదవీకాలం ముగిసిన సభ్యుల స్థానంలో కూడా ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. శనివారం హైదరాబాదులో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వివిధ అంశాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆగస్టు 15వ తేదీలోగా రైతుల రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. స్థానిక ఎన్నికల లోపే వానకాలం పంటకు రైతుబంధు వేసి, రుణమాఫీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా శనివారం జరిగే మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఏం చర్చ జరగనుందనేది పల్లెల్లోని ఆశావాహుల్లో టెన్షన్ నెలకొంది.

ఆ రోజు రాత్రి ఏం జరిగింది

- తహసీల్దార్ కార్యాలయంలో మంతనాలు

అక్షర దర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఆ రోజు రాత్రి ఏం జరిగిందనే దానిపై జిల్లాలో విస్తృత చర్చ జరుగుతోంది. జిల్లాలో ఇప్పటికే వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లాయి. ఎంతో విలువైన భూములు సైతం తెల్ల కాగితాలు, నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ల ద్వారా పేర్లు చేతులు మారిన విషయం బహిరంగ రహస్యం. ఇందుకు సంబంధిత అధికారులు సైతం వత్తాసు పలిసినట్లు గతంలో ఓ ప్రజాప్రతినిధి సైతం ఆరోపించారు. పలు పార్టీలు ఆందోళనలు కూడా చేశాయి. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారుల సహకారంతో చేజెక్కించుకుంటున్న ఉదంతం జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో బుధవారం రాత్రి సమయంలో కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు వాళ్ల విధులు నిర్వర్తించడంతో పాటు ఓ భారీ సెటిల్మెంట్ సైతం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సెటిల్మెంట్ లో భారీగా నగదు, భూమి చేతులు మారినట్లు పట్టణ కేంద్రంలో పలువురు చర్చించుకుంటున్నారు. విలువైన భూమి కబ్జాపై కలెక్టర్ కు గతంలో ఫిర్యాదు వెళ్లింది. అయినా ప్రభుత్వ భూమి కబ్జా చేసి కోట్లాది రూపాయలు దండుకున్నట్లు తెలుస్తోంది. ఈ తతంగం వెనుక ఓ వ్యక్తి చక్రం తిప్పినట్టు తెలుస్తోంది. సదురు వ్యక్తి తహసీల్దార్,రెవెన్యూ, మున్సిపాలిటీతో పాటు సంబంధిత ఇతర శాఖల అధికారులతో సమానంగా సమన్వయం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కబ్జా చేసి భూమిని మాయం చేసిన ఘనుడు అతనే అని తెలిసినా.. చట్టరీత్య చర్యలు తీసుకోవాల్సిన అధికారులే స్వయంగా ఆ వ్యక్తిని పిలిపించి తహసీల్దార్ కార్యాలయంలో రాత్రి వేళ మంతనాలు చేయడం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. మంతనాల మతలబేంటని చర్చించుకుంటున్నారు. ఈ విషయం గత రెండు రోజులుగా పలు వాట్సప్ గ్రూపులో వైరల్ అవుతున్నది. సోషల్ మీడియాలో ప్రధాన చర్చనీయాంశమైంది. భూ మాయపై కొందరు వ్యక్తులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

'ధరణి' స్పెషల్ డ్రైవ్ పున:ప్రారంభం

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. 'ధరణి' పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ పున: ప్రారంభిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల సమాఖ్యలచే ఏకరూప దుస్తులు తయారుచేయించి జూన్ 10లోగా విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, డిఎస్ డిఓ సంధ్యారాణి, డిసిసిఓ శివ ప్రసాద్ రెడ్డి, కాలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, సంబంధిత శాఖల అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః: ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసీల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధించినవే వస్తున్నాయని, వీటిపై ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఉన్నప్పటికీ రికార్డు సమయంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాల్సి ఉందని, వీటిని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశామని, వీటిని త్వరితగతిన కొనుగోలు దారులకు అప్పగించాలని, గోదాముల నుంచి త్వరితగతిన ధాన్యం తరలింపు పూర్తి కావాలని సీఎస్ సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అకాల వర్షం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

అయోమయంలో అన్నదాత

లోతట్టు ప్రాంతాలు జలమయం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః అకాల వర్షాలు అన్నదాతలకు కన్నీరు పెట్టిస్తోంది. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం వానకు తడిసిపోయింది. వరద ఉదృతికి ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల నిర్వహాకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేస్తే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని వాపోయారు. పది రోజుల కిందట తెచ్చిన ధాన్యంను కాంటా వేయలని వర్ధన్నపేట రైతులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన రైతుల ధాన్యాన్నే కాంటా వేస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రాత్రి వర్షాలు కురిసాయి. శుక్రవారం కూడా కొనసాగింపు వర్షాలు పడ్డాయి. నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. జోగులాంబ, నాగర్ కర్నూల్ జిల్లాలో లోటు వర్షపాతం రికార్డు అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోను వర్షపాతం నమోదైంది. వరంగల్ జిల్లాలో సగటున 49.0 మి.మీ. వర్షం పడింది. వరంగల్ మండలంలో 85.4మి.మీ, వర్ధన్నపేట మండలంలో 84.2, రాయపర్తి మండలంలో లో73.6 మి.మీ. అత్యధిక వర్షం పడింది. గీసుకొండ 48.8, దుగ్గొండి 40.2,నల్లబెల్లి 30.2, నర్సంపేట 17.4, ఖానాపూర్ 28.6, చెన్నారావుపేట 34.6, సంగెం 60.4, పర్వతగిరి 48.6, నెక్కొండ 23.4, ఖిలావరంగల్ 61.2మి.మీ వర్షం పడింది. హనుమకొండలో ఓ అపార్ట్ మెంట్ పై గురువారం అర్ధరాత్రి పిడుగు పడి ఫ్లాట్లలోని టీవీలు, ఫ్రిడ్జిలు, ఫ్యాన్లు కాలిపోయినట్లు స్థానికులు తెలిపారు. నగరంలో అక్కడక్కడ చెట్లు నేలరాలాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు

నయింనగర్ నాలా సర్వే నిర్వహించండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

అక్షర దర్బార్, హనుమకొండః రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అధికారులను ఆదేశించారు. నయింనగర్ నాలాను కమిషనర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకోసం మూడు నాలుగు రోజుల్లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ప్రెసిడెన్సీ స్కూల్ నుండి డబ్బాల బ్రిడ్జి వరకు రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. సర్వే అయ్యాక రిటైనింగ్ వాల్స్ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించిన మ్యాపు ను కమిషనర్ పరిశీలించి నాలా హద్దులకు చెందిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి పరిధిలో ఉన్న కోర్టు కేసుల గురించి టౌన్ ప్లానింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సిటీ ప్లానర్ వెంకన్న ఆర్డీవో దత్తు, డిసిపి ప్రకాష్ రెడ్డి, బల్దియా ఈఈ రాజయ్య, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, డిఈఈ హర్షవర్ధన్ హనుమకొండ తహసీల్దార్ విజయ్ కుమార్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి తదితరులు ఉన్నారు.

నేడు రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

అక్షర దర్బార్, హైదరాబాద్ః రాష్ట్ర కేబినెట్ సమావేశం శనివారం సచివాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వివిధ శాఖలు పలు అంశాలపై నివేదికలు సిద్ధం చేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ విభజన వివాదాలపై మంత్రివర్గం చర్చించనుంది. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై సమావేశంలో మంత్రులు చర్చించనున్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదికపై చర్చించి, మరమ్మతులు, తదుపరి కార్యచరణలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కొత్త విద్యా సంవత్సరం సన్నాహాలపై కూడా మంత్రివర్గంలో మాట్లాడనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదేళ్లు పూర్తి కానున్నందున, పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. పునర్విభజన చట్టంలోని షెడ్యూలు 9, 10లోని వందకుపైగా ఆస్తుల విభజన, హైదరాబాద్లో ఏపీకి కేటాయించిన భవనాల స్వాధీనం, బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ కేబినెట్ ముందు పెట్టనుంది. ఏపీతో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతు రుణమాఫీపై మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. లోకసభ ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున, ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సీఎం చెబుతున్న నేపథ్యంలో దానికోసం నిధుల సమీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32,000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంతో పాటు విధివిధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీకరణ, ప్రత్యామ్నాయ, నూతన మార్గాల అన్వేషణపై కేబినెట్ చర్చించనుంది.

గడువులోగా హాస్పిటల్ పనులు పూర్తి చేయాలి

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో ఆదేశించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్యలతో కలిసి క్రిస్టియానా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. కాకతీయ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ఎంజీఎం, సీకెం, టీబీ, ప్రాంతీయ నేత్ర వైద్యశాల, జీఎంహెచ్ ఆసుపత్రుల పనితీరును కార్యదర్శి ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయా ఆసుపత్రుల్లోని ఎక్విప్ మెంట్, సిబ్బంది వివరాలపై చర్చించారు.

అధికారులతో మాట్లాడుతున్న క్రిస్టియానా జెడ్ చొంగ్తో

ముందుగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను, ఎంజీఎం ఆసుపత్రిని, కెఎంసీ లోని పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిని వారు సందర్శించారు. ఆసుపత్రులలోని పలు విభాగాల పనితీరును ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా క్రిస్టియానా జెడ్ చొంగ్తో మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగేందర్, ఈఈ జితేందర్ రెడ్డి, టిఎస్ఎంఐడిసి ఎస్ఈ దేవేందర్, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, కేఎంసీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, కంటి ఆసుపత్రి, సికేఎం ప్రసూతి, జీఎంహెచ్, టిబి ఆసుపత్రుల పర్యవేక్షకులు గిరిధర్, విజయలక్ష్మి, నిర్మల, శ్రవణ్, ఎల్అండ్ టీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే గ్రామాభివృద్ధి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్ నర్సంపేట: గ్రామస్తులు ఐకమత్యంతో మెలుగుతూ పరస్పర సహకారం అందించి సమన్వయంతోనే ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఇందుకు తిమ్మరాయునిపాడు గ్రామం నిదర్శనమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండలంలోని తిమ్మారాయునిపాడు గ్రామం ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు జిల్లా నుండి పదిమందిగా వచ్చి రెండువేల ఎకరాల భూమిలో సేద్యం చేసుకుని ఇక్కడి నుండి ప్రపంచదేశాలలో పాస్టర్లుగా, మత బోధకులుగా, ఉద్యోగులుగా, ప్రజాప్రతినిధులుగా ఎదిగారని గుర్తు చేశారు ఏసుప్రభు దీవెనలతో ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు.గత 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో నాకు చేదోడు వాదోడుగా ఉంటూ సహకరించారని తెలిపారు రాబోయే రోజుల్లో ఈ గ్రామం తో పాటు

ఎమ్మెల్యే మాధవరెడ్డిని సన్మానిస్తున్న మత బోధకులు

ఈ ప్రాంత ప్రజలకు సాధ్యమైన మేరకు సేవలందిస్తానని అన్నారు అనంతరం మతబోధకులు ఎమ్మెల్యే ను సన్మానించి ఆశీర్వాదం అందిం చారు. గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటుచేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో తిమ్మరాయునిపాడు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి దంపతులకు సన్మానం

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని మొలుగూరి బిక్షపతి నివాసంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి చంద్రకళ– బిక్షపతిల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి, ఒంటేరు వరుణ్, బొచ్చు జెమిని, ఒంటేరు రవికుమార్, బొచ్చు అనిల్, ఒంటేరు సుధాకర్, బొచ్చు సంపత్ బొచ్చు అఖిల్, పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

విపక్ష కూటమి పేకమేడలా కూలుతుంది

- వాళ్లు అధికారంలోకి వస్తే రామమందిరంపైకి బుల్డోజర్లే

- యూపీలో జరిగిన ప్రచార సభలో ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు

అక్షర దర్బార్, ఢిల్లీః లోకసభ ఎన్నికల తర్వాత విపక్ష కూటమి పేకమేడలా కూలుతుందని ప్రధాని నరేంద్ర మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. వారు అధికారంలోకి వస్తే రామ మందిరం పైకి బుల్డోజర్లు వస్తాయని కాంగ్రెస్ , సమాజ్ వాదీ పార్టీలను ఉద్దేశించి విమర్శించారు. ఆ పార్టీలు అధికారంలోకి వస్తే బాలరాముడిని మళ్లీ టెంట్‌లోకి పంపుతారని మోడీ ఆరోపించారు. బుల్డోజర్ ఎక్కడ నడిపించాలి, ఎక్కడ నడిపించకూడదో యోగి ఆదిత్య నాథ్ దగ్గర ట్యూషన్ తీసుకోవాలని హితవు పలికారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బారాబంకీలో శుక్రవారం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోడీ పాల్గొని మాట్లాడారు. కొత్త ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, యువత కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకోనుందని ప్రధాని చెప్పారు. అందుకోసం ప్రజల ఆశీస్సులు తీసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టనుందని దేశానికే కాదు ప్రపంచానికి తెలుసు అన్నారు. ఒకవైపు దేశ ప్రయోజనాల కోసం ఎన్డీఏ కూటమి పనిచేస్తుంటే, మరోవైపు దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఎన్నికల్లో పోటీ చేస్తోందని మోడీ విమర్శించారు. శ్రీరామనవమి రోజున రామమందిరంపై ఎస్పీకి చెందిన ఓ సీనియర్ నేత అనుచిత వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పును మార్చాలని కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు కుటుంబం, అధికారమే ప్రథమ ప్రాధాన్యం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మోడీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అమేథిలో ఆయన పోటీ చేసే సాహసం చేయరని తాను ముందే ఊహించానని, ఇప్పుడు అదే నిజమైందని ఎద్దేవా చేశారు.

కేజ్రీవాల్ కు ఈడీ మరో బిగ్ షాక్

అక్షర దర్బార్, ఢిల్లీః ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ మరో బిగ్ షాక్ ఇచ్చింది . ఈ కేసులో నిందితుల జాబితాలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ను పేర్కొవడం గమనార్హం. ఒక రాజకీయ పార్టీని నిందితుల జాబితాలో ఈడీ చూపించడం దేశంలో చర్చనీయాంశమైంది. ఈ కేసుకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్, హవాలా ఆపరేటర్ల మధ్య చాట్‌లను కనుగొన్నట్లు ఈడీ సుప్రీంకోర్టుకు తెలిపింది. కేజ్రీవాల్ తన డివైజ్‌ల పాస్‌వర్డ్‌ను వెల్లడించడానికి నిరాకరించడంతో హవాలా ఆపరేటర్ల డివైజ్‌ల నుంచి చాట్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ పేర్కొంది. ఈ మేరకు ఈ కేసుకు సంబంధించి దాఖలు చేయనున్న తదుపరి ఛార్జిషీట్‌లో నిందితుల జాబితాలో ఆమ్ ఆద్మీ పార్టీ పేరును చేర్చబోతున్నట్లు ఢిల్లీ హైకోర్టుకు ఈడీ తెలిపింది. ఎక్సైజ్ పాలసీ కేసులో బెయిల్ కోరుతూ ఆప్ నేత మనీష్ సిసోడియా పిటిషన్‌ను కోర్టు పరిశీలిస్తున్న సమయంలో కేంద్ర ఏజెన్సీ ఈ విషయం కోర్టుకు తెలిపింది. సప్లమెంటరీ చార్జిషీట్‌లో ఆప్ పేరును పేర్కొంటున్నట్లు దర్యాప్తు ఏజెన్సీ తెలిపింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ మద్యం ఎక్సైజ్ పాలసీకి సంబంధించి ఈడీ దాఖలు చేసిన ఆరో అనుబంధ ఛార్జిషీట్ పరిశీలనపై వాదనలను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మే 20కి వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈడీ 8 వేల పేజీలతో సప్లమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై మే 20న విచారణ చేపడతామన్న జడ్జి తెలిపారు.

రైతులకు తీపి కబురు

- త్వరలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి

- ఖాతాల్లో జమ చేసేందుకు సన్నాహాలు

అక్షర దర్బార్, హైదరాబాద్: రైతులకు తీపి కబురు. త్వరలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కాబోతుంది. అన్నదాతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 2019 ఫిబ్రవరిలో దీన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు పంట సాయంగా ఎకరానికి ఏటా రూ.6 వేలు అందిస్తోంది. ఈ రూ.6 వేలను సంవత్సరానికి మూడు విడతలుగా నేరుగా రైతుల అకౌంట్స్లో జమ చేస్తూ వస్తోంది. ఏప్రిల్– జులై తొలి విడతగా, ఆగస్టు– నవంబర్ రెండో విడతగా, డిసెంబర్– మార్చి మూడో విడతగా.. రూ.2 వేల చొప్పున కేంద్రం ఈ ఆర్థిక సాయం అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పీఎం కిసాన్ పథకం ద్వారా 16 సార్లు నిధులు రిలీజ్ చేసింది. ఫిబ్రవరి 28న మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధుల్ని విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మొత్తం 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పుడు 17వ విడత నిధులు విడుదల కావాల్సి ఉంది. ఇవి ఎప్పుడు అకౌంట్లలో జమ అవుతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు మే నెల చివరి వారంలో లేదా జూన్ నెల మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ సారి ఈ– కేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే పీఎం కిసాన్ డబ్బు అకౌంట్లో జమ అవుతుందనే చర్చ కూడా సాగుతోంది. అలాగే బ్యాంక్ ఖాతా కూడా ఆధార్‌తో లింక్ అయ్యి ఉండాలి. ఈ రెండు పనులు చేయకపోతే పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు జమ కావని తెలుస్తుంది.

సైబర్ నేరాలపై జాగ్రత్త అవసరం

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకుని సైబర్ నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండానే వారి డబ్బులను దోచుకుంటున్నారని, ప్రజలు అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దని,ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దని అప్రమత్తతోనే మోసాలకు చెక్ పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ–మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు, విద్యార్థులు, యువకులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పదొద్దని, గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని ఎస్పి సూచించారు. లాటరీలు, బ్యాంకుల రివార్డు పేరిట, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశ చూపి మోసం చేస్తున్నారని, బ్యాంక్ నుంచి మట్టాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని,, మీ ఏటీఎం పని చేయడం లేదని, కారు గెల్చుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో, క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారని ఎస్పి పేర్కొన్నారు. బహుమతులు, లాటరీలు గెల్చున్నారంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయవద్దని ఎస్పి వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని ఎస్పి పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

ఎమ్మెల్సీ విఠల్ కు ఊరట

- హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

అక్షర దర్బర్, ఢిల్లీః బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. విఠల్ ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. తదుపరి విచారణ జులై నెలకు వాయిదా వేసింది. ఎమ్మెల్సీగా విఠల్ ఎన్నిక చెల్లదని, రూ.50వేల జరిమానా విధిస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. విఠల్ ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా 2022లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తాను వేసిన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. నామినేషన్ను తాను ఉపసంహరించుకోలేదని పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తనను ప్రతిపాదించిన కిషన్ సింగారి తన సంతాలను ఫోర్జరీ చేసి నామినేషన్ ఉపసంహరణ పత్రాలను సమర్పించారని ఆయన వాదించారు. విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోరుతూ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజేశ్వర్ రెడ్డి పిటిషన్పై సంతకాలను, నామినేషన్ ఉపసంహరణ పత్రాలపై సంతకాలను హైకోర్టు కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరీకి పంపించి నివేదిక తెప్పించింది. అనంతరం ఈ తీర్పును వెల్లడించింది. అడ్వకేట్ కమిషన్ నివేదిక, సాక్షుల విచారణ, ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే అప్పీల్ చేయడానికి కొంత సమయం ఇవ్వాలని విఠల్ తరఫు న్యాయవాది కోరడంతో తీర్పు అమలును నాలుగు వారాలకు నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో విఠల్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో స్టే విధించింది.

లైంగికదాడి.. హత్య

- అంగన్ వాడీ టీచర్ హత్యకు పక్కా ప్లాన్

- లిఫ్ట్ ఇస్తానని బైక్ పై తీసుకెళ్లి...

- అడవిలో లైంగికదాడి.. స్కార్ఫ్ తో మెడకు చుట్టి హత్య

- ఇద్దరు నిందితుల అరెస్టు.. నగలు, బైకు స్వాధీనం

అక్షర దర్బార్, తాడ్వాయి: తాడ్వాయి మండలం కాటాపూర్ అడవిలో జరిగిన అంగన్వాడి టీచర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అంగన్వాడి టీచర్ పై అత్యాచారం జరిపి ఆమెను హత్య చేసినట్లు గుర్తించారు. నిందితులను ఇద్దరిని కూడా అరెస్టు చేసినట్లు ప్రకటించారు. అరెస్ట్ అయిన నిందితుల నుంచి ఒక మోటార్ సైకిల్, మూడు తులాల బంగారం గొలుసు, పుస్తెలు, వృద్ధురాలు హ్యాండ్ బాగ్, అందులో ఉన్న బ్యాంక్ పాస్ బుక్స్, ఆధార్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటారం అడవిలో ఈనెల 14న అంగన్వాడీ టీచర్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యపై ములుగు డీఎస్పీ శుక్రవారం వివరాలను వెల్లడించారు. ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో పనిచేస్తున్నారు. ఈనెల 14న కాటాపూర్ గ్రామంలో విధులను ముగించుకున్న అంగన్వాడీ టీచర్ చిన్నబోయినపల్లి గ్రామానికి వెళ్లేందుకు బయలుదేరారు. గ్రామంలో బస్సు మిస్ అవ్వడంతో అంతకుముందే పరిచయం ఉన్న ఆకుదారి రామయ్య తాను లిఫ్ట్ ఇస్తానని కాటాపూర్ గ్రామంలో ఆమెను బైకు ఎక్కించుకున్నాడు. కాటాపూర్ నుంచి అంగన్వాడీ టీచర్ తో బైకు పై బయలుదేరిన ఆకుదారి రామయ్య అడవిలో నీళ్ల ఒర్రె వద్దకు ఆమెను తీసుకెళ్లాడు. అక్కడ ఆకుదారి రామయ్య, పగిడి జంపయ్య ఇద్దరు కలిసి అంగన్వాడీ టీచర్ ను అడవిలో కొద్ది దూరం తీసుకెళ్లారు. ఆమెపై లైంగికదాడి చేశారు. తర్వాత అంగన్వాడి టీచర్ మెడలో ఉన్న బంగారం పుస్తెలతాడు లాక్కునే ప్రయత్నం చేయగా ఆమె ప్రతిఘటించారు. ఇద్దరు కలిసి స్కార్ఫ్ తో ఉరివేసి చంపారు. మృతురాలి కొడుకు రడం చరణ్ ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు విచారణ చేపట్టారు. పస్రా ఇన్ స్పెక్టర్ వంగపల్లి శంకర్, తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ ఫుటేజీల, నిందితుల కాల్ డేటా ఆధారంగా పూర్తి ఆధారాలు సేకరించారు. శుక్రవారం నిందితులను ఇద్దరిని పట్టుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పస్రా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఐ చింత నారాయణ, హెడ్ కానిస్టేబుల్ కిషన్, హనుమాన్ పోలీస్ కానిస్టేబుళ్లు పూజారి రమేష్, జాజ సాంబయ్య, అప్పాల రమేష్, గోపు రాజీవ్, కాసగోని రాజేష్ ను ములుగు డీఎస్పీ అభినందించారు.